క్లుప్తంగా

సమాజ సేవ ప్రతి ఒక్కరి బాధ్యత



నిజామాబాద్‌నాగారం: ప్రతి ఒక్కరూ సమాజ సేవ చేయాలని న్యాయవాది మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘం శనివారం హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో మానవత్వానికి సత్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సమాజ సేవ చేస్తున్న డాక్టర్ మద్దుకూరి సాయి బాబుకు సన్మానం చేశారు. ఘనపురం దేవేందర్, శ్రీధర్ ఆనంద భారతి స్వామీజీ, నరసింహారెడ్డి, చిట్టిమిళ్ల హరిప్రసాద్, సుమిలాశర్మ, తిరుమల శ్రీనివాస్ ఆర్య, సంజీవన్‌రావు, కాసర్ల నరేష్‌రావు, సుజాతరెడ్డి, గంగాధర్, అన్యం పద్మజారెడ్డి, రేణుక, హనుమాండ్లు, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు

నియామకం



సుభాష్‌నగర్: కాంగ్రెస్ ఫిషర్‌మెన్ జిల్లా చైర్మన్‌గా మోపాల్ మండలంలోని బోర్గాం(పి) గ్రామానికి చెందిన పి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన కార్యాలయంలో బోర్గాం శ్రీనివాస్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయి కుమార్ ప్రకటించారు. నాయకులు కెతావత్ మోహన్, బట్టు సాయిరాం, సుద్దులం శ్రీనివాస్, ఎంపీటీసీలు రాములు, రమేష్, బున్నె రవి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బూత్ కమిటీ సమావేశం

ఇందల్వాయి: మండలంలోని డొంకల్, గౌరారం, జీకే తండా గ్రామాల్లో శనివారం బీఆర్‌ఎస్ బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మండల నాయకులు పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు దాసు, ఎంపీపీ రమేష్ నాయక్, వైస్ ఎంపీపీ అంజయ్య, ఎంపీటీసీ చింతల దాసు, గడ్కొల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



సుభాష్‌నగర్: నగరంలోని ద్వారకనగర్‌లో డీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చలివేంద్రాన్ని శనివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు డెక్కల సుమన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీకి గుణపాఠం చెబుతాం

పెర్కిట్(ఆర్మూర్): భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న బీజేపీ ప్రభుత్వానికి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆర్మూర్ నియోజకవర్గ కన్వీనర్ మూగ ప్రభాకర్ అన్నారు. మామిడిపల్లిలో శనివారం 'ఎన్నికలు–ప్రజాస్వామ్యం, భవిష్యత్ కార్యాచరణపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో అన్ని కులసంఘాలు, విద్యార్థి సంఘాలు, వామపక్ష పార్టీల మద్దతు కూడగట్టుకుని బీజేపీని ప్రజా క్షేత్రంలో ఓడించడానికి కృషి చేస్తామన్నారు. నాయకులు నారాయణ, పల్లెపు వెంకటేష్, కుతాడి ఎల్లయ్య, లింబాద్రి, అంగరి ప్రదీప్, అస్లాం, అబ్దుల్లా, ప్రకాష్, సుధాకర్, సాయిరాం పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనాలి



నందిపేట్(ఆర్మూర్): అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కోరారు. నందిపేటతో పాటు మండలంలోని వెల్మల్ గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు. నందిపేటలో బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలలో పాల్గొని జెండా ఎగురవేశారు. వెల్మల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను కాపాడాలని కోరారు. మచ్చర్ల సాగర్, ఎంపీపీ వాకిడీ సంతోష్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎర్రం యమునముత్యం, ఉల్లి శ్రీనివాస్‌గౌడ్, బాలగంగాధర్, బొడ్డు రాజశేఖర్, ప్రభాకర్, మురళి, భరత్, భజరంగ్, కానూరిసాగర్, గందంసాయిలు, రాజేందర్, సంతోష్ పాల్గొన్నారు.

డేంజరస్ బైపాస్..



- నగరం మీదుగా వెళ్లే బైపాస్ రోడ్డుపై అధికంగా జరుగుతున్న ప్రమాదాలు
- నివారణ చర్యలు చేపట్టాలని వాహనదారుల వేడుకోలు

నిజామాబాద్ రూరల్: రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాధవనగర్–కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డు గుండా నిత్యం వేలాది వాహనాలు హైదరాబాద్, కామారెడ్డి జిల్లా వైపు నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. ఈక్రమంలో వాహనాలను అతివేగంతో నడపడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఇదీ పరిస్థితి..

అర్సపల్లి నుంచి ఖానాపూర్ చౌరస్తా వరకు దాదాపు రూ.ఏడు కోట్లతో 2.5 కిలో మీటర్ల మేర బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. కానీ ఒకవైపు మాత్రమే రోడ్డును వేసి, వదిలేశారు. మిగిత కిలోమీటర్ మేర అలానే వదిలేశారు. ఈ రోడ్డు గుండా బోధన్, బైంసా, మహారాష్ట్ర వైపు నిత్యం వందలాది వాహనాలు వెళ్తుంటాయి. అలాగే కలెక్టరేట్ సమీపంలో ఉన్న యూటర్న్ చాల ప్రమాదకంగా ఉంది. అదే విధంగా కంఠేశ్వర్ బైపాస్ దాటాకా ఉన్న హైదాబాద్ వెళ్లే చోట ఇటీవల జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. అలాగే యువత బైక్‌లను ఇష్టారీతిన నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధితశాఖ అధికారులు స్పందించి రోడ్లపై స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు చేయాలని, పోలీస్ పికెటింగ్‌ను నిర్వహించాలని, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఇటీవల జరిగిన ప్రమాదంలో పొదల్లోకి దూసుకెళ్లిన వాహనం



బైపాస్ రోడ్డు వద్ద ప్రమాదకరంగా ఉన్న యూటర్న్

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..

బైపాస్ రోడ్డు గుండా నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. సంబంధిత ఆధికారులు అక్కడక్కడ రోడ్డుపై స్పీడ బ్రేకర్లు నిర్మించాలి. ముఖ్యంగా యువకులు వాహనాలను నెమ్మదిగా నడపాలి, లేదంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రయాణికులు మద్యం సేవించి, రాంగ్ రూట్‌లో వాహనాలను నడపొద్దు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌లను ధరించాలి. ప్రతిఒక్కరూ తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.

–మహేశ్, ఎస్సై, రూరల్ పోలీస్ స్టేషన్

ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం



తూంపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సిరికొండ: అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చీమన్‌పల్లి, పందిమడుగు, పాకాల, గోప్యనాయక్ తండా, వర్జన్ తండా, తూంపల్లి, కొండాపూర్, ముషీర్‌నగర్ గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి తరపున ఆయన శనివారం ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్డీఏ పాలనలో దేశం ఏమాత్రం అభివృద్ధి చెందలేదని అన్నారు. ఎంపీ అర్వింద్ జిల్లాకు ఒక్క రూపాయి నిధులు తేలేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే ఒక్కో గ్యారంటీని అమలు చేస్తు ముందుకు వెళుతున్నదన్నారు. ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని చెప్పారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి పదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి తన ఆస్తులను పెంచుకున్నారే తప్ప నియోజకవర్గాన్ని ఏ మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. అనంతరం ఎదురుకొండ వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో స్థానికులు అడిగిన సమస్యలను ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి, ముప్ప గంగారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు రవి, జెడ్పీటీసీ మాన్‌సింగ్, సొసైటీ చైర్మన్లు గంగాధర్, రాములునాయక్, రాంరెడ్డి, నరేష్, సంతోష్, రమేష్, దేగాం సాయన్న, రాజారెడ్డి, రూప్‌సింగ్, లక్ష్మన్, దేవరాజు, వినోద్, లింగారెడ్డి, మల్లేష్‌యాదవ్, జగన్, సంతోష్, గౌస్, చంద్రగౌడ్, ఎల్లయ్య, బలరాం పాల్గొన్నారు.

గణేశ్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు





ఆధ్యాత్మికం

నిజామాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని గణపతి ఆలయాల్లో శనివారం సంకష్టహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద గల శుభం కరోతి గణపతి ఆలయంలో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. గాయత్రినగర్‌లోని సిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం, హారతి, గరిక పూజలు చేసి, మొక్కలు తీర్చుకున్నారు. ఆలయాల చైర్మన్‌లు చిలుముల భూషన్‌చారి, మచ్చ చంటయ్య, అర్చకులు రాజుశర్మ, భక్తులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపు కోసం కృషి చేయాలి



నగరంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న పార్టీ నాయకులు

నిజామాబాద్‌నాగారం: రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. నగరంలో శనివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ అర్బన్ ప్రజలు బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మళ్లీ ముఖ్యమంత్రిగా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ని చూడాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. అనంతరం నగరంలోని పార్టీ కార్యాలయం వద్ద బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఎగురవేసి, సంబురాలు నిర్వహించారు. మేయర్ నీతూకిరణ్, శేఖర్, సిర్ప రాజు, సువర్ణ, ప్రభాకర్‌రెడ్డి, సత్య ప్రకాష్, సుజీత్ సింగ్ ఠాకూర్, మురళి, రాజు పాల్గొన్నారు.

ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తాం

మాక్లూర్/నందిపేట్(ఆర్మూర్): కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 నాటికి రైతులకు రూ: 2 లక్షల రుణమాఫీ వర్తింప చేస్తామని కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుంజ్లి, కొత్తపల్లి, చిక్లి గ్రామాలలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిజామాబాద్ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి చేతిగుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసేవరకు కేంద్రాలు కొనసాగుతాయని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. బీఆర్‌ఎస్ నాయకుడు డీలర్ శ్రీనివాస్‌తో పాటు మరికొంత మంది వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. నందిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నందిపేట, డొంకేశ్వర్ మండలాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి తాటిపత్రి జీవన్‌రెడ్డిని అత్యదిక మెజార్టీతో గెలుపించాలని అన్నారు. నాయకులు రవీందర్‌రెడ్డి, రవికుమార్, వెంకటేశ్వర్‌రావు, పోశెట్టి, గంగాధర్‌గౌడ్, బూరోల్ల అశోక్, శ్రీనివాస్‌గౌడ్, భూపాల్, పురుషోత్తంరావు, దయాకర్‌రావు, అమరేందర్‌రావు పాల్గొన్నారు.



కొత్తపల్లిలో మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి

ప్లాస్టిక్ విక్రయిస్తే జరిమానా

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ప్లా స్టిక్ విక్రయిస్తు న్న పలు దుకా ణాల్లో శనివా రం ఎన్విరాల్‌మెంట్ అధికారి పూర్ణమౌళి దాడులు నిర్వహించి దుకాణా యాజమానులకు జరిమాన విధించారు. పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్‌ను విక్రయించవద్దన్నారు. మూడు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే రూ. 12వేల జరిమానా విధించారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గెలిస్తే ప్రజా సమస్యలను పరిష్కరిస్తా



న్యావనందిలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్



డిచ్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

సిరికొండ: పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలంలోని న్యావనంది, గడ్కోల్ గ్రామాల్లో శనివారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో బాజిరెడ్డి మాట్లాడుతూ.. ఎంపీగా అరివ్వింద్ జిల్లాను అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలిస్తే మనం ఏ పనికైనా జగిత్యాల వెళ్లాల్సి వస్తుందన్నారు. న్యావనందిలో గత నాలుగేళ్ల క్రితం జరిగిన పుర్రె మమత హత్య కేసులో తన ప్రమేయం ఉందని ఎంపీ అర్వింద్ ఆరోపణలు చేశారని, మా ఇంటి దేవుడైన రావుట్ల రాజరాజేశ్వరస్వామి మీద ఒట్టు వేసి చెబుతున్నానని, అందులో నా ప్రమేయం ఉంటే తాను సర్వనాశనం అవుతానని, నాపై అనవసరంగా ఆరోపణలు చేసిన వారు సర్వనాశనం అవుతారని ఉద్వేగంగా పేర్కొన్నారు. ఎన్నికల్లో తనను గెలిపించాలని ప్రజలను కోరారు. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, ధర్పల్లి జెడ్పీటీసీ జగన్, శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, రాజేంధర్, సురేంధర్, కలిగోట నర్సారెడ్డి, అబ్బాస్, రమేష్‌రెడ్డి, సాయిచరణ్, రాజారెడ్డి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం

డిచ్‌పల్లి: మండలకేంద్రంలో శనివారం బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ వీ.గంగాధర్‌గౌడ్, జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, పార్టీ నాయకులతో కలిసి పార్టీ బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి కేక్‌ను కట్ చేశారు. అనంతరం నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. అబద్దపు హామీలతో ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది లోపే గద్దె దిగిపోవడం ఖాయమనిపేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



బోధన్: బాలబాలికలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్య సమాజ్ ప్రతినిధులు తెలిపారు. పట్టణంలోని ఆర్యసమాజ్ ప్రాంగణంలో ఆర్య సమాజ్, దయానంద గోశాల బోధన్ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలబాలికలకు సదాచార ప్రశిక్షణా శిబిరం శనివారం కొనసాగింది. మే 2వరకు శిబిరం కొనసాగనున్నట్లు నిర్వహకులు తెలిపారు. శిబిరంలో బాలబాలికలకు కర్రసాము, యోగ, ధ్యానం సాధన శిక్షణ నిర్వహించారు. ఆర్య సమాజ్ ప్రతినిధి ప్రదీప్‌గుప్తా, అధ్యాపకులు ఉట్నూరు పద్మ, ప్రణవ్‌కుమార్, వేదమిత్ర పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,200	వెండి (కిలో)	85,000
22 క్యారెట్స్	67,525	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	60	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	45	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	40	60
కాకరకాయ	50	70	గోబిపువ్వు	35	60
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	35	60	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	45	60
పుదీనా	35	50	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	రత్నం (తెలుగు) - 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	టిల్లు స్క్వేర్ (తెలుగు) - 1.40 మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 10.45, 4.40, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	రత్నం (తెలుగు) - 11.30, 2.45, 6.00, 9.15
స్క్రీన్-2	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ–తెలుగు)- 1.40, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)–4.20, 10.35, బడే మియా ఛోటే మియా (3డీ హిందీ)-7.15
స్క్రీన్-3	మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 1.00, టిల్లు స్క్వేర్ (తెలుగు)-4.00, 10.35, ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 7.10
స్క్రీన్-4	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 1.10, కొంచెం హట్‌కే (తెలుగు) - 4.35, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 7.15, 10.40
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	హ్యాపీడేస్ (తెలుగు)
లలితామహల్	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
విజయ్	రత్నం (తెలుగు)


మత విద్వేష రాజకీయాలు సరికావు



సమావేశంలో మాట్లాడుతున్న వినాయక్‌రెడ్డి

ఖలీల్‌వాడి: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో మత విద్వేష రాజకీయాలు చేయడం సరికాదని టీడీఎస్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వినాయక్‌రెడ్డి అన్నారు. ప్రగతినగర్ మున్నూరుకాపు కల్యాణమండపంలో శనివారం తెలంగాణ సోషల్ డెమోక్రటిక్‌ఫోరం ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారంలో మత విద్వేష రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక ఫాసిస్టు ఎన్డీఏ శక్తులను పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు, యువత, కార్మికులు, రైతులపైనే ఉందన్నారు. హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్, నాయకులు రాయల చంద్రశేఖర్, చలపతిరావు, సర్దార్ భక్తావర్‌సింగ్, గోవర్ధన్, వనమాల కృష్ణ, ఆకుల పాపయ్య, శ్రీనివాస్, సాయిబాబా, ప్రభాకర్, నరేందర్, దాసు, వెంకన్న, సుధాకర్, శివకుమార్, భూమయ్య పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి



వర్ని: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వి వరించాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ కార్యకర్తలకు పిలు పునిచ్చారు చందూరు మండల కేంద్రంలో శనివా రం నిర్వహించిన మండల కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ జహీరాబాద్ అభ్యర్థి బీబీ పాటిల్ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. మాశెట్టి విటల్, శ్రీనివాస్, నాగం సాయిలు, గణేష్‌సింగ్, చరణ్, సాయిరెడ్డి, నర్సింలు, సుమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక..

రుద్రూర్: కోటగిరి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన 20 మంది యువకులు శనివారం బీజేపీలో చేరారు. కోటగిరిలోని పార్టీ కార్యాలయంలో వారికి యెండల లక్ష్మీనారాయణ బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని మోదీపై నమ్మకంతోనే బీజేపీలోకి భారీగా చేరుతున్నారని యెండల అన్నారు. దొరబాబు, ఏముల నవీన్, మోహన్‌రావ్, రామేశ్వర్, నితిన్, కళ్యాణ్, దత్త, ఈశ్వర్ పాల్గొన్నారు.